


8లో..

## దేశం రూపురేఖలు మార్చేది మీరే..

**రూబీ జెస్ట్‌లో కేయూ వీసీ తాటికొండ రమేష్**


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 222 బుధవారం | 06 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5






# టార్గెట్.. 14/17



### లోక్ సభపై కాంగ్రెస్ గురి

- రంగంలోకి గెలుపు గుర్రాలు
- ప్రజలకు చేరువైన ప్రజాపాలన
- ఉచితాలు గట్టెక్కిస్తాయన్న ధీమా
- రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి
- అభ్యర్థుల జాబితా ప్రకటించే చాన్స్

వివరాలు 2లో..

అసెంబ్లీ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించి రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే ఊపు కొనసాగించాలని వ్యూహ రచన చేస్తోంది. 17కి 14 సీట్లు గెలిచేలా పథకం రూపొందిస్తోంది. గెలుపు గుర్రాలను రంగంలోకి దింపి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా అధిష్ఠానం పావులు కదుపుతోంది. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో షార్ట్‌లిస్ట్ సైతం పూర్తయింది. అయితే ఇటీవల జరిగిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీలో తొమ్మిది మంది అభ్యర్థులు ఖరారైనట్లు నెట్టింట చెక్కర్లు కొడుతోంది. మొత్తం 17 మంది జాబితా ప్రస్తుతం ఏఐసీసీ సెంట్రల్ ఎన్నికల కమిటీ దగ్గర ఉందని.. ఏ క్షణమైనా అధికారిక ప్రకటన ఉండొచ్చని తెలియవచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీకి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఏఐసీసీలో జరిగే స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి ఆయన హాజరు కానున్నారు. ఒకటి రెండు రోజుల్లో మెజారిటీ లోక్‌సభ స్థానాలను ఏఐసీసీ ప్రకటించనుంది. **- వరంగల్ వాయిస్, వరంగల్**




## నాలుగు నెలలు.. నలుగురు తహసీల్దార్లు

**అయోమయంలో ఆఫీస్ సిబ్బంది | ఇబ్బందుల్లో రైతులు**

నాలుగు నెలల్లో నలుగురు తహసీల్దార్లు మారిన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చోటుచేసుకుంది. బదిలీపై ఇక్కడికి రావడం..నెల తిరక్కుండానే ట్రాన్స్ ఫర్ కావడం ఇక్కడ పరిపాటిగా మారింది. దీంతో రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సదానందం అయినా కొంత కాలం ఇక్కడ పనిచేస్తారా లేక ఆయనను కూడా త్వరలోనే బదిలీ చేస్తారా అన్న ఆందోళన స్థానికంగా నెలకొంది. **- వరంగల్ వాయిస్, ములుగు**



2లో

## తూర్పు బీఆర్ఎస్ ఖాళీ

- కాంగ్రెస్‌లో చేరిన 11 మంది కార్పొరేటర్లు
- నలుగురు మాజీ కార్పొరేటర్లు
- 12 మంది డివిజన్ అధ్యక్షులు
- ఫలించిన కొండా దంపతుల వ్యూహం



7లో

## అసమాన్యుడు

### బొద్దున వెంకటేశ్వర్లు..

**అంచెలంచెలుగా ఎదిగిన తీరు..**

- 12వ అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం మహాసభల విజయవంతానికి కృషి
- జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక